ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 26.06.2026 సమయం: 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు.

2. మొహర్రం పండగను రాష్ట్ర వ్యాప్తంగా భక్తి శ్రద్దలతో జరుపుకుంటున్నారు.

3. భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం అభివృద్ధి పనులను రేపటి నుంచి ప్రారంభిస్తున్నట్టు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రకటించారు.

4. రాబోయే మూడు రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

**డ్రగ్ ఫ్రీ-సీఎం**

మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. యువతలో సానుకూల ఆలోచనలు , విలువలు పెంపొందించి మాదక ద్రవ్యాల రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ మేరకు మాదక ద్రవ్యాల దుర్వినియోగం , అక్రమ రవాణాకు వ్యతిరేకంగా అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి సందేశ మిచ్చారు. మాదక ద్రవ్యాలు వ్యక్తి జీవితాన్నే కాకుండా కుటుంబాలను విచ్చిన్నం చేస్తాయని , తద్వారా సమాజంపై ప్రతికూల ప్రభావం చూపడంతో పాటు శాంతి భద్రతలకు సంబంధించిన సమస్యలకు దారితీస్తాయని

అన్నారు. మాదక ద్రవ్యాల నియంత్రణ అక్రమ రవాణాను అరికట్టేందుకు అవగాహన ,
అప్రమత్తత, సామాజిక బాధ్యత ఎంతో అవసరమని పేర్కొన్నారు. డ్రగ్ ఫ్రీ తెలంగాణ లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై సహకరించాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

(డెస్క్)

**బీజేపీ-రాంచందర్ రావు**

బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ ఈనెల 28 నుంచి మూడు రోజుల పాటు రాష్ట్రంలో పర్యటిస్తారని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామ్ చందర్ రావు తెలిపారు. ఈనెల 28న హైదరాబాద్ చేరుకొని శంషాబాద్‌లోని రంగారెడ్డి జిల్లా కార్యాలయం నుంచి మొత్తం 10 జిల్లాల బీజేపీ ఆఫీసులను ప్రారంభిస్తారని తెలిపారు. అదే రోజు సాయంత్రం నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో GHMC పరిధిలోని మూడు కార్పొరేషన్ల ప్రతినిధులతో , రాష్ట్ర కార్యాలయంలో ఎంపీలు, ఎమ్మెల్సీలతో సమావేశం అవుతారని తెలిపారు.

పీటీసీ, హైదరాబాద్

**మొహర్రం-స్టేట్**

రాష్ట్ర వ్యాప్తంగా మొహర్రం వేడుకలను ముస్లింలు భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నారు. హైదరాబాద్ పాతబస్తీలో ముహర్రం సంతాప దినాల ఊరేగింపులు ప్రారంభమయ్యాయి. చారిత్రాత్మక బీబీకా ఆలం జులూస్.. దబీర్‌పురా నుంచి నయాపూల్ వరకు ఏడు కిలోమీటర్ల మేర సాగనుండగా , ఈ ఊరేగింపులో వేలాదిగా షియా ముస్లింలు పాల్గొంటున్నారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం నగర పోలీస్ శాఖ రెండు వేల మంది సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసింది. ఇందులో టాస్క్ ఫోర్స్, షీ టీమ్స్, క్రైమ్ విభాగాల పోలీసులు ఉన్నారు. చార్మినార్ , పరిసరాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించి వాహనాలను ప్రత్యామ్నాయ మార్గాల్లోకి మళ్లిస్తున్నారు. రద్దీ దృష్ట్యా ప్రయాణికులు పాతబస్తీ వైపు రాకుండా ఇతర మార్గాలను ఎంచుకోవాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

(పీటీసీ, హైదరాబాద్)

**మొహర్రం-ఆసిఫాబాద్**

ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా మొహర్రం పండగను భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నారు.. జిల్లాలోని రెబ్బెన మండలం , పుంజుమేరగూడలో స్థానిక ఎమ్మెల్యే కోవలక్ష్మి "పెద్ద సరిగెత్తు" కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలో మైనారిటీలు పీర్లతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. పండగ సందర్భంగా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

(ఆసిఫాబాద్ జిల్లా పిటిసి)

**భద్రాచలం దేవస్థానం-పొంగులేటి**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం అభివృద్ధి పనులకు రేపు శ్రీకారం చుడుతున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రకటించారు. భక్తుల మనోభావాలకు అనుగుణంగా ఆగమశాస్త్ర నియమాలను కచ్చితంగా పాటిస్తూ ఆలయ అభివృద్ధి పనులు చేపట్టాలని స్పష్టం చేశారు. భద్రాచలం ఆలయ వైభవం , ఆధ్యాత్మికతకు ఎటువంటి భంగం కలగకుండా , సంప్రదాయ శిల్పకళను ప్రతిబింబించేలా రాతి నిర్మాణాలకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు. వచ్చే శ్రీరామ నవమి నాటికి నిర్దేశించిన పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయడానికి ముందస్తుగానే పనుల విభజన చేసుకొని సమతరంగా అన్ని పనులు చేపట్టాలని సూచించారు.

(డెస్క్)

**ఆసిఫాబాద్ - మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం**

ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం జిల్లా ఎస్పీ నితిక పంత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని ఏఆర్ హెడ్ క్వార్టర్స్ నుంచి డి.ఎస్.పి అశోక్ నేతృత్వంలో విద్యార్థులతో కలిసి ర్యాలీగా బయలుదేరి అంబేద్కర్ చౌక్

వద్ద మానవహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ... విద్యార్థి దశ నుంచి మాదకద్రవ్యాలతో కలిగే చెడుపై అవగాహన కలిగి ఉండాలన్నారు.

బైట్ ... జిల్లా ఎస్పీ నితిక పంత్

పిటిసి, ఆసిఫాబాద్

**మంచిర్యాల-డ్రగ్స్**

మంచిర్యాల జిల్లా చెన్నూరు పట్టణంలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల అక్రమ రవాణా నిరోధక దినోత్సవం సందర్భంగా పోలీసులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రధాన పురవీధుల గుండా విద్యార్థులతో కలిసి ర్యాలీ చేపట్టి , డ్రగ్స్ రహిత సమాజం కోసం మానవహారం ఏర్పాటు చేశారు.

(పీటీసీ మంచిర్యాల జిల్లా)

**సీఎం**

హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఉచిత ప్రమాద బీమా రక్షణ కల్పించేందుకు వివిధ బ్యాంకులతో ప్రభుత్వం అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈ కార్యక్రమానికి హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ... రూపాయి ప్రీమియం చెల్లించకుండానే ఉద్యోగుల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. గతంలో సింగరేణి కార్మికులకు అందించిన కోటి రూపాయల బీమా విజయవంతం కావడంతోనే దీనిని ప్రభుత్వ ఉద్యోగులకూ వర్తింపజేస్తున్నామని స్పష్టం చేశారు.

(డెస్క్)

వాతావరణం

రాబోయే మూడు రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు అక్కడక్కడ పడే అవకాశం ఉందని అంచనా వేసింది. నేడు మంచిర్యాల, జగిత్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో రేపు ఆదిలాబాద్, నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డితో పాటు పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఎల్లుండి హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాల్లో కూడా భారీ వర్షాలు పడవచ్చని అంచనా వేసింది.

(డెస్క్)

**వరంగల్-రిజిస్ట్రేషన్స్**

రిజిస్ట్రేషన్, స్టాంపుల శాఖలో నిర్వహణ పనుల కారణంగా నేటి నుంచి ఈ నెల 28వ తేదీ వరకు రిజిస్ట్రేషన్ అనుబంధ ఆన్ లైన్ సేవలు నిలిపి వేయనున్నట్టు వరంగల్ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. దీంతో ఉమ్మడి వరంగల్ జిల్లాలో భూ, ఆస్తి రిజిస్ట్రేషన్లు మూడు రోజుల పాటు జరగని వెల్లడించారు.

(వరంగల్ జిల్లా పీటీసీ)

**మంచిర్యాల-ప్రజా పాలన**

మంచిర్యాల జిల్లాలో నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ సమీక్ష సమావేశంలో ప్రజల వినతులు, సమస్యల పరిష్కారం, పెండింగ్ అంశాలపై ప్రత్యేక డాక్యుమెంట్ సిద్ధం చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ దివ్య దేవరాజన్

అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి పాల్గొన్నారు.

(పీటీసీ మంచిర్యాల జిల్లా)

**భద్రాద్రి కొత్తగూడెం-పోలియో**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఈ నెల 28న నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా వైద్య , ఆరోగ్య అధికారి డాక్టర్ తుకారం రాథోడ్ పిలుపునిచ్చారు. పాల్వంచలోని జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ కార్యాలయంలో రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం వైద్యులు, సిబ్బందితో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడారు.

(పీటీసీ- భద్రాద్రి కొత్తగూడెం)

**సిరిసిల్ల-సదరం**

రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఈనెల 30 నుంచి సదరం శిబిరాలు నిర్వహిస్తున్నట్లు ఆసుపత్రి సూపరిండెంట్ ప్రవీణ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 30న కంటి చూపు, జూలై 2, 3న ఆర్థో, వినికిడి. 4,6,7,8వ తేదీల్లోనూ కంటిచూపు, ఆర్థో, 9న జనరల్.. 17,18వ తేదీల్లో మానసిక సమ స్యలు ఉన్నవారు సదరం శిబిరానికి సంబంధిత ధ్రువపత్రాలతో హాజరు కావాలని పేర్కొన్నారు.

పిటిసి, రాజన్న సిరిసిల్ల

**పల్స్ పోలియో -ఆసిఫాబాద్**

ఆసిఫాబాద్ జిల్లాలో ఈనెల 28వ తేదీన నిర్వహించే ప్రత్యేక పల్స్ పోలియో దినోత్సవం ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా వైద్య అధికారి సీతారాం తెలిపారు. 15 మండలాల్లో కోసం 667

కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. జిల్లాలోని ప్రతి పిల్లలకి పల్స్ పోలియో చుక్కలు వేసే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

పిటిసి, ఆసిఫాబాద్

**పల్స్ పోలియో- నల్లగొండ**

ఈనెల 28 నుంచి మూడు రోజుల పాటు చేపట్టే పల్స్ పోలియో కార్యక్రమానికి వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాహుల్ తెలిపారు.

(పీటీసీ నల్లగొండ జిల్లా)

**నాగార్జున సాగర్- నీటి విడుదల**

నాగార్జునసాగర్ ఎడమ కాల్వకు ఎన్నెస్పీ అధికారులు నీటిని విడుదల చేశారు. ఖమ్మం జిల్లాలోని పాలేరు జలాశయం ప్రాంతంలో తాగునీటి సమస్యను తీర్చడం కోసం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఒక టీఎంసీ నీటిని విడుదల చేయనున్నట్లు ప్రాజెక్టు ఎస్ఈ మల్లికార్జునరావు తెలిపారు.

పీటీసీ నల్లగొండ

సిరిసిల్ల-మహిళా హక్కులు

మహిళా చైతన్యంతోనే హక్కుల రక్షణ సాధ్యమని రాజన్న సిరిసిల్ల జిల్లా మహిళా సాధికారత జిల్లా కేంద్రం కోఆర్డినేటర్ రోజా పేర్కొన్నారు.

(పి టి సి, రాజన్న సిరిసిల్ల జిల్లా)